# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
5 ఏప్రిల్ 2026


# వైద్యాధికారుల పనితీరు మెరుగుపడాలి

## వైద్య సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలి

### బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు తప్పనిసరి చేయాలి

### ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరగాలి





**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన వైద్య, ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తాను ఇటీవల జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు వివిధ సమస్యలను గుర్తించానన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పనికిరాని ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించినప్పటికీ చాలాచోట్ల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత మెడికల్ అధికారులు బాధ్యతాయుతంగా లేకుంటే తమ కిందిస్థాయి సిబ్బంది కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, లీవ్ లెటర్ రాయకుండా విధులకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని పీహెచ్ సీలు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రిల్లో బయోమెట్రిక్ విధానంలో హాజరు తప్పనిసరి చేయాలని, యంత్రాల్లో ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకుని వినియోగించాలన్నారు. ఆయా ఆసుపత్రుల్లోని వివిధ రిజిస్టర్ల నిర్వహణ, వ్యాక్సినేషన్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయా ఆసపత్రుల వైద్యాధికారులు తమ సమీపంలోని సబ్ సెంటర్స్ కు, ఇతర క్యాంపులకు వెళ్లినప్పుడు ముందుగానే సంబంధిత రిజిస్టర్లో పేర్కొన్నాలన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్ తో పాటు ఇతర కార్యక్రమాలన్నీ వంద శాతం విజయవంతం చేసేలా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాల్సి ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుంచి వైద్య సేవలకు చాలామంది రోగులు కర్నూలుకు వెళ్లాల్సిన అవసరం ఏముందని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఏరియా ఆసుపత్రులతో పాటు సబ్ సెంటర్స్ సాయి వరకు ప్రతి 15 రోజులకోసారి వైద్యాధికారులు తమ సిబ్బందితో సమన్వయ సమావేశాలు నిర్వహించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. వైద్యాధికారులు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల ఆరవ తేదీ నుంచి 11వ తేదీ వరకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని వైద్య కేంద్రాల డాక్టర్లు, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ దొంగిలించిన వ్యక్తిని

# అరెస్టు చేసిన చౌటుప్పల్ పోలీసులు

**మునుగోడు, ఏప్రిల్ 4 (నినాదం):**

మునుగోడు నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో ,బుధవారం నాడు స్కూటీ దొంగిలించిన దొంగను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు. పూర్తి వివరాల్లోకెళ్తే: తేదీ:1.4.2026 రోజు మధ్యాహనం 12.00 గంటలకు గరిసే రామస్వామి తండ్రి బాలయ్య, వయస్సు(47) కులం :రజక, వృత్తి: ఆర్టీసీ కాంట్రాక్టర్, నివాసం ఇంటి నెంబర్ 1-54, తూర్పు బజారు, గుండ్రంపల్లి గ్రామం, చిట్యాలమండలం, నల్గొండ జిల్లా, తన యొక్క డెస్టిని125 (విఎక్స్) బి ఎస్ వి ఐ బి ఆర్ . నెంబర్ టీఎస్05 ఎఫ్ వి 7147, గల స్కూటి పై తన యొక్క పని మీద చౌటుప్పల్ కి వచ్చి తన స్కూటిని చౌటుప్పల్ లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్ లో పెట్టి బయటకు వెళ్లి, మరల తిరిగి మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో వచ్చి చూడగా, స్కూటీ కనిపించలేదు. అట్టి స్కూటీని ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకొని పోయినారు. ఫిర్యాదుదారుడు అట్టి విషయం పై పోలీసు స్టేషన్ చౌటుప్పల్ కు వచ్చి ధరఖాస్తు ఇవ్వగా ,ఇట్టి విషయములో క్రైమ్ నెంబర్.167/2026 యు/ ఎస్ 331(3) ,305 బి ఎం ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.ఇట్టి కేసులో ఇన్స్పెక్టర్ చౌటుప్పల్ G, మన్మధకుమార్ ఆదేశాల ప్రకారం, , యస్.ఐ కనకటి యాదగిరి మరియు సిబ్బంది మల్లాం సందీప్, ఎం.భారద్వాజ్, ఉడుగు సైదులు కలసి తేదీ 4.4 .20 26 శనివారం రోజు ఉదయం 8 గంటలకు వలిగొండ ఎక్స్ రోడ్ లో వాహనాలు చెకింగ్ చేస్తుండగా అంతలో ఒక్క వ్యక్తి టీ ఎస్ 05 ఎఫ్ ఈ 7147 డెస్టిని 125 స్కూటీ పై వస్తున్న వ్యక్తి, పోలీసు లను చూసి ఒక్కే సారి అట్టి స్కూటీని రివర్స్ లో తీసుకుని పారిపోతుండగా ,అప్పడు మాకు అనుమానం వచ్చి అట్టి వ్యక్తిని పట్టుబడి చేసి, అతన్ని విచారించగా, అతను ఇట్టి స్కూటిని చౌటుప్పల్ లోని ఎల్లప్ప హోటల్ సెల్లార్ నందు దొంగిలించినాను అని మరియు వీటితో పాటు ఇంకా 3 మోటార్ సైకిల్ ను కూడా గతం లో దొంగిలించినాను అని చెప్పినాడు అట్టి వ్యక్తి ని వెంటనే పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. నేరస్తుని యొక్క పూర్తి వివరాలు:1. పందుల విష్ణు అలియాస్ వర్ధన్, చింటూ@ తండ్రి నరసింహ, వయసు ( 21) కులం ఎస్సీ మాదిగ వృత్తి కూలి, నివాసం ఎస్సీ కాలనీ నార్కట్ పల్లి, నల్గొండ జిల్లా. 2. అతని వద్ద నుండి స్వాదినము చేసుకున్నవి: (1.) టీఎస్05 ఎఫ్ ఈ7147 స్కూటీ డెస్టినీ 125 చౌటుప్పల్ క్రైమ్ నెంబర్167/2026(2.) టీ ఎస్ 30 ఈ 6919 యూనికాన్ బైక్ చౌటుప్పల్ క్రైమ్ నెంబర్ 444/2025( 3.) ఏపీ 24 వై 4578 గ్లామర్ బైక్ హయత్ నగర్ క్రైమ్ నెంబర్.549/2026(4.) ఏపీ24 ఏ ఎం హీరో హోండా స్ప్లెండర్ ప్లస్3551 నల్గొండ టూ టౌన్ క్రైమ్ 153/2026) అట్టి నేరస్తుడిని జుడీష్యల్ రీమండ్ గురించి తేదీ 4.4.2026 శనివారం రోజు కోర్ట్ కు పంపడం జరిగిందని సిఐ మన కుమార్ తెలిపారు.




# ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవాలి

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం) :**

ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ కచ్చితంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార గోడ ప్రతులను శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో 14 ఏళ్ల అమ్మాయిలకు సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేస్తుందన్నారు. దీనికి ప్రముఖ హీరో అల్లు అర్జున్ మద్దతుగా నిలవడం ఎంతో అభినందనీయమన్నారు. భవిష్యత్తులో అమ్మాయిలు క్యాన్సర్ బారిన పడకుండా ఈ వ్యాక్సిన్ ఎంతో తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ చొరవ తీసుకొని అవగాహన కల్పించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలం రాజు, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల సురేష్, జిల్లా అధ్యక్షుడు నరేందర్, దీపక్, మహేష్, కృష్ణ, కార్తీక్, గోపి తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక అవసరం ఉన్న లబ్ధిదారులు

# ఇసుక వాహనంలో నమోదు చేసుకోండి

## బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**ఆర్మూర్, ఏప్రిల్ 4 (నినాదం):**



బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో, అన్ని వాడలలో, అన్ని కాలనీలోని ఇసుక అవసరం ఉన్న ప్రజలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రభుత్వ అభివృద్ధి పనుల కాంట్రాక్టర్లు, ప్రైవేటు ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒకరికి చౌకగా ఇసుక అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేరుగా ఇసుక అందించేందుకు, బ్రోకర్ లకు, అక్రమార్కులకు తావు ఇవ్వకుండా ఇసుకను ప్రతి ఇంటికి అందించేందుకు ఇసుక వాహనం యాప్ ఏర్పాటు చేయడమే కాకుండా, యాప్ లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని నేరుగా ఇసుకను లబ్ధిదారులు పొందేందుకు అవకాశం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనత అని బాలకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మన ఇసుక వాహనంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుభవం లేని వారు, ఇతరులతో మన ఇసుక వాహనం యాప్ లో డౌన్లోడ్ చేయించుకుని అధికారులు ఇసుకను పొందవచ్చు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత రెండు నెలలుగా యాప్పు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యాప్ లో ఇసుక అవసరం ఉన్నవారు ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుంటే ఒకవేళ లబ్ధిదారులకు తమ ట్రాక్టర్ ఉంటే ఇసుక పాయింటు నుండి నేరుగా ఇసుకను తరలించుకునే అవకాశం ఉందన్నారు. ఒకవేళ ట్రాక్టర్ లేని లబ్ధిదారులు అద్దెకు ట్రాక్టర్లు మాట్లాడుకుని, ట్రాక్టర్లలో నింపేందుకు కూలీలను మాట్లాడుకుని, ఇసుకను తరలించుకోవచ్చు అన్నారు. ఇట్టి అవకాశాన్ని ఇసుక అవసరం ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఒకవేళ యాప్ డౌన్లోడ్ చేయరాని వారు నేరుగా అనుభవం ఉన్న వారితో గాని, రెవెన్యూ ఆఫీసులో ఇసుకకు అవసరం ఉన్న రేటు మేరకు డబ్బులు చెల్లించి యాప్ లో డౌన్లోడ్ చేయించుకోవచ్చని ఆయన కోరారు.



## ఒంటరి జీవితం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం)**

రామాపురం గ్రామానికి చెందిన రామస్వామి వయసు 40 సంవత్సరాలు గల వ్యక్తి ఒంటరితరాన్ని భరించలేక చీరతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగినది 10 సంవత్సరాల తర్వా త తన భార్య పిల్లలు రామస్వామి వదిలేసి వాళ్ల పుట్టింటికి వెళ్లడం జరిగింది రామస్వామి మద్యానికి బానిస కావడం వలన వారి పిల్లలకి తీసుకొని పుట్టింటి వెళ్ళిపోయింది. ప్రస్తుతము అతనికి నాలుగు సంవత్సరాల నుండి ఆయన పక్షవాతంత్రం ఇంటిలో ఒంటరిగా ఉంటున్నాడు అయితే శనివారం అందాజా 12 గంటల సమయంలో ఇంటిలో ఎవరు లేని సమయంలో ఒంటరి జీవితం పై విరక్తి కలిగి ఇంటిలో ఉన్న చీరతో ఉరి వేసుకున్నాడు అనికి తెలిపారు ఏ విషయమై మృతుడి తండ్రి ఆంజనేయులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో 7వ తేదీ మెగా జాబ్ మేళా



**గద్వాల బ్యూరో ఏప్రిల్ 2, (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ఈ నెల 7వ తేదీన ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఎం ఏ ఎల్ డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గద్వాల్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా వివిధ కంపెనీలలో సుమారు 500 ఉద్యోగాల భర్తీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ జాబ్ మేళాలో టీవీఎస్, ఎస్ ఎల్ లు మాక్స్, ఎస్ ఎల్ ఎ పి, హుందాయి గ్లోవిస్, టాటా, ఎలక్ట్రానిక్స్, టాఫే, ఫైన్ టూల్స్, డి ఎస్ సి -డి ఏ ఈ ఛాన్స్ సీఏట్ కంపెనీ, సుంగువు, హైటెక్ మదర్ సన్, దుమ్ముజిన్ వివో ఎస్ హుందాయి,సంస్థలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన నిరుద్యోగ యువత మరియు 10వ తరగతి,ఇంటర్,డిగ్రీ, ఐటీఐ, విద్యార్హతలు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డు నమోదు చేసుకొని జాబ్ మేళాలో హాజరుకావాలని సూచించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి కోరారు. ఇతర వివరాల కోసం 9985764544 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

# అంబేడ్కర్ కమ్యూనిటీ హాలుకు ఎంపీ వద్దిరాజు రూ.20 లక్షలు హామీ

**కొత్తగూడెం, ఏప్రిల04(నినాదం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర 20 లక్షల రూపాయలు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమకారుడు, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నవతన్ విజ్ఞప్తి, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవ సిఫార్సు మేరకు రవిచంద్ర కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలు ఇస్తానని ప్రకటించారు. కొత్తగూడెంలో పర్యటిస్తున్న ఎంపీ రవిచంద్రను నవతన్ కలిసి హాల్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదన వివరాలను అందజేశారు.తన విజ్ఞప్తి పట్ల వెంటనే సానుకూలం గా స్పందించడంతో నవతన్ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు రాఘవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 4 (నినాదం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా ఇప్పటికే ఏఈఆర్ఓ లకు, బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు చేసినందున ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు చేయని చోట వెంటనే నిర్వహించాలన్నారు. బూత్ లెవెల్ అధికారుల యాప్ పై అవగాహన కలిగి ఉండాలని, మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ జిల్లాలో 74 శాతానికి చేరుకుందని, మరింత వేగవంతం కావడానికి కృషి చేయాలన్నారు. గద్వాల మున్సిపాలిటీ పరిధిలో ప్రక్రియ కాస్త వెనుకబడిందని, వేగవంతం చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల అధికారి మంజుల, సురేష్, తదితరులు పాల్గొన్నారు.






# బస్సులు లేక కాలినడకన పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామానికి చెందిన విద్యార్థులు గత 10 సంవత్సరాలుగా గ్రామానికి బస్సు రానందున ఎర్రటి ఎండలో చెప్పులు లేకుండా 5 కి.మీ. అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కి వెళుతున్నారు. ఎలక్షన్ల ముందు పాలకులు మీ గ్రామానికి రోడ్డు తెస్తాం, బస్సు తెస్తాం అని చెప్పి ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప సమస్యకు పరిష్కారం లభించడంలేదు. గ్రామానికి బస్సు లేక రోడ్డు లేక వివిధ రకాల వాహనాల్లో ప్రయాణించి ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ఇంకెందరో విద్యార్థులు చదువులు మానేశారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు అయినా పాలకులు పల్లెల బ్రతుకులు మార్చడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి భవిష్యత్తు కోసం ప్రణాళిక కోసం ప్రభుత్వం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు, ఆర్టీసీ డి ఎం, సంబంధిత అధికారులు, చర్యలు తీసుకొని బస్సు వేయాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.







# ఇల్లందు మార్కెట్ కమిటీకి రికార్డు ఆదాయం

## వరుసగా రెండోసారి రూ.4 కోట్ల మార్కెట్ ఫీజు వసూలు

**కొత్తగూడెం, ఏప్రిల్ 4(నినాదం)**

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధిలో కొత్త మైలురాయిని నమోదు చేసింది. వ్యాపారస్థులు సకాలంలో మార్కెట్ ఫీజులు చెల్లించడం, అలాగే మార్కెట్ సిబ్బంది చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌ల ఫలితంగా ఈ ఏడాది గణనీయమైన ఆదాయం సాధ్యమైంది. మార్కెట్ సిబ్బంది నేరుగా వ్యాపారస్తుల వద్దకు వెళ్లి నెలసరి నివేదికలు సేకరించడం, ఫీజు వసూళ్లను కట్టుదిట్టంగా అమలు చేయడం ద్వారా మార్కెట్ ఆదాయం పెరిగింది. ముఖ్యంగా, సుమారు 1,30,000 క్వింటాళ్ల మొక్కజొన్నను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన దానికి మార్కెట్ ఫీజు లేదు అయినప్పటికీ ఇల్లందు మార్కెట్ వరుసగా రెండోసారి రూ.4 కోట్ల మార్కెట్ ఫీజును వసూలు చేసి రికార్డు సృష్టించింది. మార్కెట్ స్థాపనకు 40 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషంగా నిలిచింది. దినదినాభివృద్ధి చెందుతున్న ఇల్లందు మార్కెట్ కమిటీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం రూ.425.26 కోట్ల మార్కెట్ ఫీజు వసూలు చేసింది. ఇది మార్కెట్ అభివృద్ధికి, రైతులు మరియు వ్యాపారుల మధ్య విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తోంది. మార్కెట్ కమిటీ చేపడుతున్న చర్యలు, పారదర్శక విధానాలు భవిష్యత్తులో మరింత ఆదాయ వృద్ధికి దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
5 ఏప్రిల్ 2026


# భూ సేకరణకు రైతులంతా సహకరించాలి

## భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం... రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

## రేడియేల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు... ఎకరాకు 80 లక్షల పరిహారం, హెచ్ఎండిఏలో ప్లాట్ డిమాండ్





**చేవెళ్ల ఏప్రిల్ 04 (నినాదం):-** రేడియేల్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులంతా సహకరించాలని భూములు పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో రేడియల్ రోడ్డు నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతుల డిమాండ్లను నేరుగా తెలుసుకున్నందుకు షాబాద్, కేశగూడ, ముద్దెంగూడ, సంకెపల్లిగూడ, నాగర్‌కుంట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో భూ నిర్వాసితులకు పునరావాసం పునరుపాధి అవకాశాలు కల్పించే అంశాలపై చర్చించారు. భూమినే జీవనాధారంగా నమ్ముకుని జీవిస్తున్న తమకు ప్రభుత్వం ఎకరాకు ₹80 లక్షల నుంచి ₹1 కోటి వరకు పరిహారం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. అదనంగా హెచ్ఎండీఏ పరిధిలో ప్లాట్ కేటాయించాలని కూడా కోరారు. రైతులు భూసేకరణకు సహకరిస్తే ప్రభుత్వం తగిన పరిహారం అందించి న్యాయం చేస్తుందని అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి హామీ ఇచ్చారు.

**రైతుల ఆవేదన...**

భూమినే జీవనాధారంగా నమ్ముకొని జీవిస్తున్న రైతులు గ్రామ సభలలో తమ ఆవేదన వ్యక్తం చేసారు. ముద్దెముగూడ గ్రామంలో రైతులు మాట్లాడుతూ... భూమిని కోల్పోయిన తరువాత మేము పురుగుగుల మందు తాగి చావాలా అని తమ బాధను వ్యక్తం చేసారు. రేడియల్ రోడ్డులో భూమి ఉన్నది కానీ వారి పేరు మీద భూభారతి పాస్ బుక్ లేదని ప్రశ్నిచగా వెంటనే అదనపు కలెక్టర్ స్పంచించి రేడియల్ రోడ్డు వెళ్తున్న భూములను వెంటనే సమస్య పరిష్కరించాలని ఆర్డీఓ , తహసీల్దార్ లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డీవో పార్థసింహా రెడ్డి, తహసీల్దార్ అన్వర్, సంబంధిత గ్రామాల సర్పంచులు అశోక్, లావణ్య చెన్నయ్య, పర్వేద నర్సింహులు, మల్లయ్య, ఒగ్గు రాజు తదితరులు, భూనిర్వాసితులు పాల్గొన్నారు.

# ప్రతి ఒకరు టోల్ ఫ్రీ నంబర్లను సద్వినియోగం చేసుకోవాలి...

**ఆర్మూర్, ఏప్రిల్ 4 ( నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ పథకాలపై గాని, సంక్షేమ పథకాలపై గాని, అభివృద్ధి పథకాలపై గాని, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంపై గాని, పార్టీ నాయకుల పై గాని, ప్రతి పథకం అందుతున్న లేదా అని తెలుసుకోవడానికి, మరింత ప్రజలకు సేవ చేసేందుకు, ఏమైనా ప్రమాదాలు గానీ, లోపాలు గాని, ఎలాంటి సమస్యలు ప్రజలకు తలెత్తిన వాటిని వెంటనే పరిష్కరించేందుకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరింత సేవా అందించాలన్న సదుద్దేశంతో టోల్ ఫ్రీ నెంబర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినం చేసుకోవడం వల్ల అటు ప్రభుత్వానికి, ప్రజలకు ఎంతగానో ఈ టోల్ ఫ్రీ నెంబర్లు ఉపయోగపడతాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కి నేరుగా ఫిర్యాదు చేసేందుకు పోర్టల్ ఫిర్యాదు నంబర్ 181, విద్యుత్ సేవ అధికారులకు 1912 టోల్ ఫ్రీ నెంబర్, జంతు సేవ పరిరక్షణకై, కొన్ని జంతువుల వల్ల కలిగే నష్టాలపై టోల్ ఫ్రీ నెంబర్ 1962, పోలీసుల సేవ పొందేందుకు 112- లేదా100 టోల్ ఫ్రీ నంబర్ కు, అగ్ని మాపక సేవ టోల్ ఫ్రీ నెంబర్ 101, అంబులెన్స్ సేవ టోల్ ఫ్రీ నెంబర్ -102, ట్రాఫిక్ పోలీస్ సేవ టోల్ ఫ్రీ నెంబర్ 103, విపత్తు వచ్చిన సమయంలో నియంత్రణకై 108, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, రైల్వే విచారణ టోల్ ఫ్రీ నెంబర్ 139, అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1031, రైలు ప్రమాదం సమయంలో ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1072, రోడ్డు ప్రమాదం సమయంలో ఆదుకునేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1073, ముఖ్యమంత్రి హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1076, క్రైమ్ వ్యంగ్యం టోల్ ఫ్రీ నెంబర్ 1090, మహిళల హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1091, భూకంప సమయంలో ప్రభుత్వం ఆదుకునేందుకై టోల్ ఫ్రీ నెంబర్ 1092, పిల్లల దుర్వినియోగ సహాయం పై టోల్ ఫ్రీ నెంబర్ 1098, రైతు కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1551, పౌర కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 155300, బ్లడ్ బ్యాంక్ టోల్ ఫ్రీ నెంబర్ 9480044444, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ టోల్ ఫ్రీ నెంబర్లను ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ టోల్ ఫ్రీ నెంబర్ల వల్ల ప్రజలకు అధికారులు సరైన న్యాయం చేయకపోయినా, ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని వారు, అన్యాయం జరిగిన వారు, ఇతరత్రా ప్రతి ఒక్కరూ తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు ఎంతో ఉపయోగపడతాయి అని పలువురు మేధావులు, ప్రొఫెసర్లు పేర్కొంటూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.



# మద్దులపల్లి మార్కెట్ కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు





**పాలేరు ఏప్రిల్ 04( నినాదం)** శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్దులపల్లి మార్కెట్ యార్డ్ నందు మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎదులాపురం వారి ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో డీఎంవో అలీం, డిసిఓ,గంగాధర్, డిఎం,మార్క్ ఫెడ్ సునీత, ఏవో,మరియు సొసైటీ సీఈఓ,స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మరియు రైతులు ప్రజా ప్రతినిధులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 5 ఏండ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టిక ఆహారం తినిపించాలి

## కౌన్సిలర్ నాజియా మక్బూల్



**కల్వకుర్తి, ఏప్రిల్ 4 (నినాదం)** ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా తినిపించాలని మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ సూచించారు. శనివారం 18వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ కౌన్సిలర్ నాజియా మక్బూల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె చిన్నారుల తల్లిదండ్రులకు గుడ్లు,పాలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.అనంతరం కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బాలింతలు,గర్భిణీ స్త్రీలు,చిన్నారులు తల్లులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఏఎన్ఎం,ఆశా వర్కర్,లతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# రేలకుంటలో బతుకమ్మ విగ్రహాల చోరీ

## గ్రామస్తుల్లో ఆవేదన.. పోలీసులకు ఫిర్యాదు

**నల్లబెల్లి, ఏప్రిల్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో రేలకుంట గ్రామంలో బతుకమ్మ విగ్రహాల చోరీ ఘటన స్థానికంగా కలకలం రేపింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హనుమాన్ దేవస్థానం నుండి రెండు బతుకమ్మ విగ్రహాలను ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామస్తుల వివరాల ప్రకారం, గత సంవత్సరం (2025) బతుకమ్మ సంబరాల సందర్భంగా గ్రామం చివరలో ఉన్న హనుమాన్ గుడి సమీపంలో ఈ విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న కొన్ని సమస్యల కారణంగా విగ్రహాలను భూమిలో నుండి తీసి హనుమాన్ దేవస్థానంలో భద్రపరిచారు శుక్రవారం రాత్రి ఆలయంలో ఉంచిన ఈ రెండు విగ్రహాలు కనిపించకపోవడంతో ఉదయం గ్రామస్తులు షాక్‌కు గురయ్యారు. వెంటనే గ్రామస్థులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఎలాంటి సమాచారం దొరకలేదు.

బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచినందున, ఆ విగ్రహాలు చోరీ కావడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆటలు, పాటలతో జరుపుకున్న బతుకమ్మకు సంబంధించిన విగ్రహాలు మాయం కావడం దురదృష్టకరమని వారు అంటున్నారు.ఈ ఘటనపై గ్రామ పెద్దలు, యువకులు కలిసి నల్లబెల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ గోవర్దన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి పాల్పడిన వారిని త్వరగా గుర్తించి విగ్రహాలను తిరిగి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు

# కిరణ్ సాయి కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి



**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం )** :జిల్లా కేంద్రంలోని విద్యుత్ నగర్ కాలనీకి చెందిన పర్వతం కిరణ్ సాయి (12) అనే విద్యార్థి, ఆదివారం తన స్నేహితులతో కలిసి అర్జాల బావి కాలువ వద్ద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ విషాద వార్త తెలుసుకున్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబాన్ని కలిసి వారిని ఓదార్చారు. విద్యార్థి అకాల మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట నలొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత టీపీసీసీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాగి వేణు కుటుంబ సభ్యులను పరామర్శించిన శివసేనరెడ్డి




**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం)** ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు పార్టీ కోసం ఎన్నో సేవలు అందించారని డిసిసి అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి అన్నారు. శనివారం శివసేన రెడ్డి రాగి వేణు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయన కుమారుడు అక్షయతో మాట్లాడారు. రాగి వేణు పార్టీకి చేసిన సేవలు, జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఎల్లవేళలా ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందిమల్ల చంద్రమౌళి తదితరులు ఉన్నారు

# సైడ్ డ్రైనేజ్ ను పరిశీలించిన డీఈఈ



**పాలేరు ఏప్రిల్ 04( నినాదం)** నేలకొండపల్లి స్థానిక మేజర్ పంచాయతీలో పంచాయతీరాజ్ డీఈఈ టి.వంశీ సైడ్ డ్రైనేజ్ లను పరిశీలించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లోని పలు వార్డులలో శనివారం పర్యటించారు. నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రైనేజ్ ను పరిశీలించారు. ఇంత కు ముందు నిర్మించిన సైడ్ డ్రైనేజ్ ను తనిఖీ చేశారు. అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రసాద్. పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత-ఎలిమినేటి జంగారెడ్డి

**వలిగొండ, ఏప్రిల్ 4 (నినాదం):** మండల కేంద్రానికి చెందిన దయ్యాల బాలరాజు ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. అతని కుటుంబానికి మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 10 వేల రూపాయలు ఆర్థిక సాయం శనివారం మృతుని కుటుంబానికి అందజేశారు.

# హోటల్స్‌పై టాస్క్ ఫోర్స్ దాడులు ఆరు సిలిండర్స్ స్వాధీనం

**పాలేరు ఏప్రిల్ 04( నినాదం)** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హోటల్స్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. మండల కేంద్రంలోని పలు హోటల్స్ లో గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్స్ ను వినియోగిస్తున్నారని సమాచారం మేరకు శనివారం దాడులు నిర్వహించారు.రెండు హోటల్స్ పై దాడులు చేయగా.కమర్షియల్స్ సిలిండర్స్ ను వినియోగించాల్సి ఉండగా.నిబంధనలకు విరుద్ధంగా గృహావసరాలకు వినియోగించే ఆరు గ్యాస్ సిలిండర్స్ ను గుర్తించారు. వాటిని స్వాధీనం స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్కోఫర్స్ ఎస్సై రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# రామన్నపేట లో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయాలి-సిర్పంగి స్వామి



**వలిగొండ, ఏప్రిల్ 4 (నినాదం):** ఈనెల 11 న రామన్నపేటలో నిర్వహించనున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. శనివారం సుంకిశాల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభించి, మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా ఏర్పడిన గ్రామీణ ఉపాధి హామీ చట్టంను నిర్వీర్యం చేయాలని జిరాంజి అను పేరుతో నూతన చట్టాన్ని ఏర్పాటు చేసి కూలీలు పని అడిగే హక్కు, కూలీలకు పని లేకుండా చేస్తుందని అన్నారు. 11వ తేదీ రామన్నపేటలో జరిగే సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, కొండే కిష్టయ్య, ఎల్లయ్య, రాములు, లక్ష్మమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# వెల్దండలో పాతకక్షలతో యువకుడి దారుణ హత్య

## టిప్పర్ తో కారును ఢీ కొట్టి బండ రాళ్ళతో మోది యువకుడి దారుణ హత్య

## దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**కల్వకుర్తి, ఏప్రిల్ 4 (నినాదం)** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామ సమీపంలో యువకుడిని దారికాచి టిప్పర్ తో కార్ ను ఢీకొట్టి, బయటికి తీసి బండ రాళ్ళతో కొట్టిచంపిన ఘటన తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే వెల్దండ మండల కేంద్రానికి చెందిన రుద్రాక్షల మహేష్ (28) శుక్రవారం రాత్రి తన వ్యవసాయ పొలంలో పని ముగించుకుని తన కారులో వెల్దండ గ్రామానికి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు దారి కాచి ఘాతుకానికి పాల్పడినట్లు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పాత కక్షలు నేపథ్యంలో మనసులో పెట్టుకుని హత్య చేసినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు కలరని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్

## జెండా ఊపి ప్రారంభించిన చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్






**కల్వకుర్తి, ఏప్రిల్ 4 (నినాదం)** గుడ్ ఫ్రైడే ఈస్టర్ పండగలను పురస్కరించుకొని కల్వకుర్తి క్రిస్టియన్ యూత్ ఫెలోషిప్ కల్వకుర్తి పట్టణంలో అన్ని సంఘాల పాస్టర్లు నాయకుల ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ప్రభు ఈ లోకంలో జన్మించారని, అందరిని సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సేవతో ఉండాలని చెప్పిన కరుణామయుడు ఏసుప్రభు అన్నారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన, పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఎంబి చర్చి నుంచి ప్రారంభమైన ఈ రన్ ఫర్ జీసస్ మహబూబ్ నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, కూరగాయల మార్కెట్, బస్టాండ్ నుంచి ఎంబి చర్చి వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, వివిధ సంఘాల పాస్టర్స్, నిర్వహణ కమిటీ సభ్యులు నేరటి రవి, నందు , యోహాను, శ్రీకాంత్, చింటు, జాయ్, వివిధ చర్చిల నుంచి క్రైస్తవులు వందలాది మంది పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం, తెలంగాణ
05 ఏప్రిల్ 2026

# టెస్కో ఆర్డర్ల రద్దు...

**చేనేత కార్మికుల ఉపాధిపై ముప్పు**
**రూ.105 కోట్ల యూనిఫాం టెండర్ రద్దుపై ఆగ్రహం**
**ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే యత్నాన్ని విరమించాలి**
**రాష్ట్ర చేనేత ఐక్య వేదిక**
**మీడియా కార్యదర్శి లింగమూర్తి**

**నల్లబెల్లి, ఏప్రిల్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి రాష్ట్రంలో చేనేత కార్మికుల ఉపాధిపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. టెస్కో (తెలంగాణ చేనేత సహకార సంఘం)కు ప్రతి ఏడాది ఇచ్చే యూనిఫాం తయారీ ఆర్డర్లను రద్దు చేయడం వల్ల వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల యూనిఫాంల తయారీ కోసం టెస్కోకు కేటాయించాల్సిన రూ. 105.54 కోట్ల టెండర్‌ను ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే ఉపాధి సమస్యలను ఎదుర్కొంటున్న చేనేత రంగం మరింత సంక్షోభంలో పడుతుందని అన్నారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థులకు దుస్తుల తయారీ బాధ్యతను చేనేత సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయని, ఈ ప్రక్రియలో వేలాది కుటుంబాలు జీవనోపాధి



పొందుతున్నాయని వివరించారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆ సంప్రదాయ వ్యవస్థ దెబ్బతింటుందని విమర్శించారు, సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఇతర ఆర్డర్లు కూడా నిలిచిపోవడంతో చేనేత కార్మికుల్లో ఆందోళన నెలకొంది. ప్రతి ఏడాది జనవరిలో రావాల్సిన ఆర్డర్లు ఈసారి ఏప్రిల్ నెలకు కూడా రాకపోవడం వల్ల కార్మికులు ఆదాయం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాల్లో కార్మికులకు ఇప్పటికే సరైన పని లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆర్డర్లను కూడా నిలిపివేయడం పరిస్థితిని మరింత విషమం చేస్తుందని లింగమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యూనిఫాం తయారీ ఆర్డర్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే యత్నాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. చేనేత రంగాన్ని రక్షించాలంటే టెస్కోకు ఆర్డర్లు పునరుద్ధరించాలని, అలాగే వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వచ్చే పనులను చేనేత సంఘాలకు అప్పగించాలని కోరారు. చేనేత కార్మికుల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పునరాలోచన చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నల్లబెల్లిలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ నిర్వహణ




**నల్లబెల్లి, ఏప్రిల్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ చేకూర్చే విధంగా మండలం కేంద్రంలో శనివారం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం భక్తిశ్రద్ధలతో,నిర్వహించబడింది. నల్లబెల్లి సి ఎస్ ఐ, చర్చ్ నుండి జీసస్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చ్ వరకు విశ్వాసులు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, హెడ్ కానిస్టేబుల్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. నల్లబెల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెడ్డి మత్తయి, గౌరవ అధ్యక్షులు రెవరెండ్ ఏపీ ప్రసాద్, సెక్రటరీ కే రూబీన్, ట్రెజరర్ జి మహేందర్ ఇతర మండల పాస్టర్లు పాల్గొన్నారు. యేసు కొరకు పరుపు, అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీలో విశ్వాసులు ప్రార్థనలు, ఆరాధనా గీతాలతో యేసు ప్రభువు పునరుత్థాన సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. కార్యక్రమం సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యేసు ప్రభువు ప్రేమ, శాంతి, క్షమ గుణాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లోఆచరించాలని సూచించారు. సమాజంలో శాంతి, ఐక్యత పెంపొందించడానికి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్వాసులు, యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో



**మహదేవపూర్ ఏప్రిల్ 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం, పలుగుల, మద్దులపల్లి గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న నర్సరీల పనులను ఎంపీడీవో రవీంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనిని పరిశీలించి నర్సరీల నిర్వహణపై కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం రాజన్న, సర్పంచులు విజయలక్ష్మి, ఉప సర్పంచ్ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, స్వాతి,ఫీల్డ్ అసిస్టెంట్ లు సతీష్, వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**నల్లబెల్లి, ఏప్రిల్ 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డ్ మెంబర్ బాణోతు నిలా--సక్రు కుమార్తె వివాహం సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను శోభాయమానం చేశారు. ఈ శుభకార్యానికి గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహం అనేది కుటుంబ వ్యవస్థకు పునాది అని, పరస్పర అవగాహన, ప్రేమ, గౌరవంతో దాంపత్య జీవితం కొనసాగించాలని సూచించారు. వధూవరులు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ రవీందర్, బాణోత్ భాక్ష, భాస్కర్, ఆర్ఎంపీ సుభాష్, రవి తదితరులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలోని ప్రముఖులు, పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వాదాలు అందజేశారు. వివాహ వేడుకలో సంప్రదాయ పూజలు, మంగళహారతులు, ఆశీర్వచనాలతో పాటు ఆనందోత్సాహాలువెల్లివిరిశాయి. గ్రామమంతా పండుగ వాతావరణంలోమునిగిపోయింది. కార్యక్రమం సజావుగా సాగి అందరినీ ఆకట్టుకుంది.

## బడిబాట పోస్టర్ ఆవిష్కరణ...



**మహాముత్తారం, ఏప్రిల్ 04(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2026 -27 విద్యా సంవత్సర బడిబాట కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రామంలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి, తహసిల్దార్ దండు శ్రీనివాస్, మహాముత్తారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేందర్, ఏఏపీసీ చైర్మన్ శైలజ, డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జాటోత్ రాంసింగ్, పిఆర్టియు మండల కార్యదర్శి అజ్మీర రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్, పాఠశాల బృందం పాల్గొన్నారు.

## రీల్స్ దాకా వేచిచూస్తారా..? అధికారులపై చైర్‌పర్సన్ ఫైర్

**కోదాడ,ఏప్రిల్ 4(నినాదం):** పార్క్ సమస్యలు సోషల్ మీడియాలో రీల్స్‌గా వెలుగులోకి వస్తేనే స్పందిస్తారా అంటూ మున్సిపల్ అధికారులపై చైర్‌పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కోదాడ మున్సిపల్ పరిధిలోని ఉత్తమ్ పద్మావతి నగర్‌లో గల అర్బన్ పార్క్‌ను ఆమె పరిశీలించారు. పార్క్‌లో నెలకొన్న నిర్లక్ష్య పరిస్థితులను గమనించిన చైర్‌పర్సన్ వెంటనే యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తూ, నిర్వహణలో లోపాలపై అధికారులను నిలదీశారు. పార్క్ నిర్వహణకు ఇద్దరు కార్మికులను (కామాటిలు) కేటాయించాలని ఆదేశించారు. గతంలో లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన పార్క్ ఈ దుస్థితికి చేరడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేయగా, స్పందించిన చైర్‌పర్సన్ త్వరలోనే అన్ని సదుపాయాలు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అలాగే, వార్డు అధికారులు పార్క్ నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.



మున్సిపల్ బడ్జెట్‌తో పిల్లల ఆటపరికరాలు ఏర్పాటు చేసి, ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ రామినేని ఉదయశ్రీ ప్రసాద్, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి, నాయకులు ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**అశ్వాపురం, ఏప్రిల్ 4:(నినాదం):** మండల పరిధిలోని మెండికుంట మల్లన్న గుడి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. మృతిని వివరాల్లోకి వెళితే మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన బొజ్జ హేమంత్ (25) కూలీగా జీవనం సాగిస్తున్నాడు. అతను తన సహచరుడు సంగు వెంకటేశ్వర రెడ్డి తో కలిసి శుక్రవారం నాడు (ఊా 20~ావీ 8854) నంబర్ గల ట్రాక్టర్‌కు జతచేసిన ట్రక్కులో సున్నపు బస్తాలను మోరంపల్లి గ్రామం నుంచి కరకగూడెం మండలం అనంతారం గ్రామానికి తరలించారు. అక్కడ బస్తాలు దింపిన అనంతరం తిరుగు ప్రయాణంలో మోరంపల్లి బంజరుకు వస్తుండగా ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు 11 గంటల సమయంలో మెండికుంట మల్లన్న గుడి వద్దకు చేరుకునే సరికి, మణుగూరు నుండి పాల్వంచ వైపు వెళ్తున్న (ఊా 24 ఎదీ 1318) నంబర్ గల లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ట్రాక్టర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ట్రక్కులో కూర్చున్న హేమంత్ ఒక్కసారిగా బయటకు ఎగిరిపడి లారీ ముందు ఎడమ చక్రం క్రింద పడ్డాడు.. లారీ కొంత దూరం ఈడ్చుకెళ్లడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ సంగు వెంకటేశ్వర రెడ్డి కి ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడని తెలిసింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని హేమంత్ మృతదేహాన్ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో భద్రపరిచారు. మృతుడి తండ్రి అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సంఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ భావజాలంతో ముందుకు సాగుదాం..




### • కోహెడలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**కోహెడ, ఏప్రిల్ 04 (నినాదం) :** కోహెడ మండల కేంద్రంలోని అంబేద్కర్ కమిటీ హాల్‌లో శనివారం మహనీయుల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వేల్పుల జాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బందెల బాలకిషన్‌ను చైర్మన్‌గా, వేల్పుల శ్రీనివాస్‌ను వైస్ చైర్మన్‌గా, గజ్జెల ప్రవీణ్‌ను కార్యదర్శిగా, కొంకటి జితేందర్‌ను కోశాధికారిగా ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా బందెల రాజమౌళి, వేల్పుల వెంకటస్వామి, తలారి నర్సయ్య, ఆరే జగదీష్, వేల్పుల మహేష్ బాబు, మంద వంశీ, వేల్పుల నరేష్ బాబు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని ఆచరణలో పెట్టి సామాజిక చైతన్యం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**చింతపల్లి, ఏప్రిల్ 4 (నినాదం):** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన శివర్ల నర్సింహా పద్మ దంపతుల కుమారుడు శివ, శిరీష , ల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ , కంకణాల వెంకట్ రెడ్డిలు శనివారం పాల్గొన్నారు. సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి,సిమర్ల శ్రీను యాదవ్,తిరుమణి పాపయ్య,దాసరి తిరుపతయ్య,కాయితి బచ్చిరెడ్డి, మర్రు శ్రీనివాసరావు,మర్రు జనార్ధన్ రావు,మర్రు రంగారావు,రెడ్డి



పరమేష్,బొడ్డు యాదగిరి, మొరుపోజు రాజు,దాసరి వెంకటయ్య,దాసరి ముత్తయ్య,రెడ్డి గాలయ్య, బోడ్డు సంతోష్, మునగాల అశోక్,సందె దేవయ్య,సందె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంపై ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**అశ్వాపురం, ఏప్రిల్ 4 (నినాదం):** అశ్వాపురం మండలంలోని మారుమూల గిరిజన గ్రామం మనుబోతులపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో ముత్యాలరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, మెనూను పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. భోజనం పరిశుభ్రత, నాణ్యతపై ఎలాంటి రాజీ పడకూడదని, పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల హాజరు, బోధన విధానాలపై ఆరా తీసి, పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్య పొందేలా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులతో సమన్వయం పెంచాలని చెప్పారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించి, వర్కింగ్ మేట్ ఎంపికలో పారదర్శకత ఉండేలా గ్రామస్తులు, కూలీలతో మాట్లాడారు. పనుల అమలులో నిష్పక్షపాత విధానం పాటించాలని, కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడియం పవన్ కుమార్, ఏపీఓ సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండల్లో పక్షులకు ఊరట కల్పించిన పర్యావరణ ప్రేమికురాలు పద్మావతి

**"ఒక చెట్టు నాటితే భూమికి జీవం**
**పక్షులకు నీరు పెడితే ప్రకృతికి నయం"**



**అశ్వాపురం, ఏప్రిల్ 4(నినాదం ):** అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న యూడీసీ పద్మావతి పర్యావరణ పరిరక్షణతో పాటు పక్షులపై ఉన్న తన ప్రేమను చాటుతూ సేవా కార్యక్రమం చేపట్టారు. మండుతున్న ఎండల వేళ దాహంతో అలమటించే పక్షుల కోసం కార్యాలయ ఆవరణలో తాగునీరు, ఆహారం ఏర్పాటు చేసి మానవత్వాన్ని ప్రతిబింబించారు. అంతేకాకుండా, మొక్కలు నాటడం ఆమెకు ఉన్న ప్రత్యేకమైన అభిరుచిగా నిలుస్తోంది. కార్యాలయ పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు పలు రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని కాపాడాలని ఆమె పిలుపునిస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చిన్నచిన్న చర్యలతోనే పర్యావరణాన్ని కాపాడవచ్చని ఆమె తన పనితీరుతో చూపిస్తున్నారు. పక్షుల కోసం నీటి పాత్రలు, ధాన్యాలు ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతను గుర్తు చేస్తున్నారు. ఈ చర్యలను చూసిన కార్యాలయ సిబ్బంది, స్థానికులు పద్మావతిని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని కోరుతున్నారు.

## క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన బీఆర్ఎస్ నేత భిల్యా నాయక్



**చింతపల్లి, ఏప్రిల్ 4(నినాదం):** గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దాడి యాదృచ్ఛికంగా జరగలేదని, కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే జరిగిందని ఆయన ఆరోపించారు. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై సందేహాలు కలిగిస్తోందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు పెరుగుతున్నాయని ఆయన విమర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలు ఉద్యమానికి దిగాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి ఒత్తిడులకు లొంగదని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 5 ఏప్రిల్ 2026


# ఫుట్ పాతులపై ఏర్పాటుచేసిన షెడ్లను మున్సిపల్ సిబ్బంది తొలగించే ప్రయత్నం

**అమానుష చర్య అంటూ చర్యలను అడ్డుకున్న పుప్పాల భాస్కర్**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం చౌరస్తాలో శనివారం జిహెచ్ఎంసి సిబ్బంది కోర్టు ఆదేశాల పేరుతో అతిగా స్పందిస్తూ చర్యలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా పాదచారులు సౌకర్యవంతంగా నడిచేందుకు ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేయబడినప్పటికీ, ఆ ఫుట్‌పాత్‌లకు వెనుక భాగంలో షాపుల మధ్య ఉన్న ఖాళీ ప్రదేశాల్లో షాపు యజమానులు వర్షం, ఎండ నుండి రక్షణ కోసం తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న షెడ్లను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించే ప్రయత్నం చేశారు.

ఈ చర్యలపై స్పందించిన స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సంబంధిత అధికారులను నిలదీశారు. ఈ విధమైన చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనుల కంటే విధ్వంసక చర్యలకే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం, ఇప్పుడు పేద, చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసి సిబ్బంది అవసరమైన ప్రదేశాల్లో సమస్యలను పరిష్కరించకుండా, అవసరం లేని ప్రాంతాల్లో ప్రజలను వేధించడం, చిన్న వ్యాపారులను బెదిరించడం, షాపుల వద్ద కూల్చివేతలకు పాల్పడడం పూర్తిగా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజల తరపున తీవ్రంగా వ్యతిరేకించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజల జీవనోపాధికి భంగం కలిగించే విధంగా కాకుండా, సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనే దిశగా ప్రభుత్వం పనిచేయాలని ఆయన సూచించారు. చిన్న వ్యాపారులను రక్షించడం, వారికి సహాయక చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని పుప్పాల భాస్కర్ వివరించారు.

## కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆమోదంతో డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీకి నూతనంగా నియమితులైన సభ్యులు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికార పార్టీ ప్రతినిధి గడ్డమీది భరత్ గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ కావలి చెన్నయ్య, డివిజన్ మాజీ అధ్యక్షులు గణేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సిపిఐ' కార్యక్రమంలో పుస్తకాల నర్సింహారావు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 04 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏప్రిల్ 1 నుండి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ఇంటింటికీ సిపిఐ - పోరాటాల పార్టీకి చేయూతనివ్వండి" కార్యక్రమం రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్‌లో ఉత్సాహంగా సాగింది. రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన ఈ మాస్ క్యాంపెయినింగ్‌కు సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై విరాళాల సేకరణను ప్రారంభించారు. బుద్వేల్ ప్రాంతంలోని సుమారు 200 కుటుంబాలను, వ్యాపార సంస్థలను నాయకులు ప్రత్యక్షంగా కలిసి పార్టీ సిద్ధాంతాలను వివరించారు. శనివారం ఒక్క రోజే ప్రజల నుండి రూ. 3,902/- విరాళంగా సేకరించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకాల నర్సింహారావు మాట్లాడుతూ, పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీకి ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలపాలని కోరారు."భారత కమ్యూనిస్టు పార్టీకి ఘనమైన చరిత్ర ఉంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే పార్టీని ఆర్థికంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందనిఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ఏ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు జె. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, భారత జాతీయ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు మునీశ్వరి, ఉపాధ్యక్షురాలు కుకునూరు వాణి, మండల కౌన్సిల్ సభ్యులు జె. సదానంద గౌడ్, ఎండి సాబీర్, మౌనిక, జ్యోతి, ఊర్మిళ, బుజ్జి, అనిత, మధు, నాగార్జున, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించండి

**అతి త్వరలో 75 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ప్రతి మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వండి**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు, ఏప్రిల్ 04 (నినాదం) :** నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీలలో అభివృద్ధిని పరుగులు పెట్టించాలని.. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు రూపకల్పన చేయాలని మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఐదు మున్సిపాలిటీల మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిషనర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదు మున్సిపాలిటీలకు 15 కోట్ల రూపాయల చొప్పున 75 కోట్ల రూపాయలు మంజూరు కావడంతో పాటు.. టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి కావచ్చిందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు స్థానిక పరిశ్రమల యాజమాన్యాలు, బిల్డర్ల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వంద శాతం పన్నులు వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర రాజధానికి సమీపంలో ఐదు మున్సిపాలిటీలు ఉండటం మూలంగా శాంతిభద్రతలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డుతో పాటు ముఖ్య కేంద్రాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కమిషనర్లను ఆదేశించారు. అభివృద్ధి పనుల రూపకల్పన, నిధుల కేటాయింపులు, ఖర్చుల్లో పూర్తి పారదర్శకత అవలంబించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు కుమార్ గౌడ్, జనార్ధన్, సుష్మ, ప్రమీల, సుమలత, కమిషనర్లు దశరథ్, వెంకటరామయ్య, తిరుపతి, అజయ్ రెడ్డి, వెంకట కిషన్, వైస్ చైర్మన్లు సంధ్య గోవర్ధన్ రెడ్డి, మహేందర్ గౌడ్, హరీష్ రెడ్డి, డిఈ వెంకటరమణ, కౌన్సిలర్ అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కొలను శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన రావూరి మల్లేశ్వర్ రావు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన రావూరి మౌలేశ్వర్ రావు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలతో కూడిన ఆశీస్సులు తీసుకున్నారు. కె ఎస్ ఆర్ స్పందిస్తూ మౌళేశ్వర్ రావును హృదయపూర్వకంగా అభినందనలు తెలిపి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎన్ పి టి సి సురేష్ యాదవ్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్, ఉపేందర్, చిరంజీవి, నరసింహారావు, నగీన తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చేగుంట : ఏప్రిల్ 4 (నినాదం) :** మాసాయిపేట మండల పరిధిలోన చెట్లతిమ్మయిపల్లి గ్రామం శివారులో ఉన్న పులిగుట్ట తండా, బానోత్ రాములు కి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు , కృషితో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన బిజెపి మండల అధ్యక్షుడు మొలుగు నాగేందర్ రెడ్డి, నాయకులు, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ సహాయం అందించడంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి , మండలం బిజెపి కార్యదర్శి నవీన్ యాదవ్, ఎస్టి, మోర్చా మండలం అధ్యక్షులు, లింగం నాయక్, ఎస్సీ మండలం అధ్యక్షులు ఆకారం బాబు, అదేవిధంగా బిజెపి కార్యకర్తలు, చంద్రం, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెరుగుదలపై భగ్గుమన్న ఆటో డ్రైవర్లు

**జవహర్ నగర్ గోగ్యాస్ బంకు వద్ద భారీ ఆందోళన**



**జవహర్ నగర్, ఏప్రిల్4 (నినాదం):** పెరిగిన ఆటో గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఆటో కార్మికులు సమరశంఖం పూరించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ ఫైరింగ్ రేంజ్ దగ్గర గోగ్యాస్ (గో గ్యాస్) ఫిల్లింగ్ స్టేషన్ వద్ద శనివారం ఐక్యంమతం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. గతంలో రూ. 57 గా ఉన్న గ్యాస్ ధరను ఏకంగా రూ. 125 కు పెంచడాన్ని నిరసిస్తూ ఐకమత్యం ఆటో యూనియన్ డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరల పెంపుతో బతుకు భారమైందని, తెలిపారు. ఐక్యంమతం ఆటో యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కట్టా కృపవరం మాట్లాడుతూఒక్కసారిగా గ్యాస్ ధరను డబుల్ కంటే ఎక్కువగా పెంచడం వల్ల ఆటో కార్మికుల బతుకులు రోడ్డున పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో రూ. 57 ఉన్న ధరను నేడు రూ. 125 కు పెంచడం దుర్మార్గం. ఈ ధరలతో ఆటోలు నడపడం అసాధ్యం. పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తాం" అని ఆయన తెలియజేశారు. ఈ ఆందోళనలో పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్మికులు యూనియన్ జనరల్ సెక్రటరీ కూరాకుల నర్సింగ్ రావు నేతృత్వంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వందలాది మంది ఆటో డ్రైవర్లు తరలివచ్చి గోగ్యాస్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.?ఈ కార్యక్రమంలో కట్టా కృపవరం (రాష్ట్ర అధ్యక్షుడు, ఐక్యంమతం ఆటో యూనియన్)?కూరాకుల నర్సింగ్ రావు (జనరల్ సెక్రటరీ)?కనపూర్ మారుతి (యూనియన్ ప్రతినిధి)?రాపోలు శంకర్ (యూనియన్ ప్రతినిధి)?ఎస్. బాలరాజ్ (జేఎంసి, జీహెచ్ఎంసి ఉపాధ్యక్షుడు) నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆటో కార్మికులు ఈ ఆందోళనలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పెరిగిన ధరల వల్ల రోజువారీ ఆదాయం అంతా గ్యాస్‌కే సరిపోతుందని, కుటుంబ పోషణ భారంగా మారిందని డ్రైవర్లు ఈ సందర్భంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి




**సిద్దిపేట ఏప్రిల్ 04(నినాదం):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లో ఉంటుంది అని అన్ని వర్గాలను అభివృద్ధి చేసుకుందాం అని సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో 11 వార్డుకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని కెసిఆర్ నాశనం చేశారు అని అన్నారు. ధనిక రాష్ట్రం గా ఉన్న తెలంగాణను అప్పుల పాలు చేశారని లక్షల కోట్లు రూపాయలు కెసిఆర్ కుటుంబం దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినక కెసిఆర్ కుటుంబం చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ రాష్ట్రం అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి లక్ష్మీ రషద్ వహాబ్ గయాస్ హర్ష విజయ్ డానియల్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ క్రీడా పాఠశాలలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

**మేడ్చల్ జిల్లా సెక్రటరీ**

**స్టాన్లీ జోన్స్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్**




**జవహర్ నగర్, ఏప్రిల్ 4 (నినాదం):** తెలంగాణ క్రీడా పాఠశాల హకీంపేటలో జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నామని మేడ్చల్ జిల్లా సెక్రటరీ స్టాన్లీ జోన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 20 విభాగంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఆసక్తి కలిగిన బాలబాలికలు 26/4/2006 నుండి 27/4/ 2010 మధ్య పుట్టిన వారై ఉండాలన్నారు. విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో ఈ నెల 6న ఉదయం 8 గంటలకు తెలంగాణ క్రీడా పాఠశాలలో 9849612733 లేదా 9000095217 నెంబర్లకు రిపోర్ట్ చేయగలరని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మేడ్చల్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా నారాయణ పట్టభద్రులు కార్యక్రమం



**అల్వాల్, ఏప్రిల్4 (నినాదం) :** అల్వాల్ నారాయణ పాఠశాలలో విద్యార్థుల పట్ట భద్రత కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రాథమిక విద్యాస్థాయి పూర్తి చేసుకొని ఉన్నత విద్యాస్థాయిలోకి అడుగుపెడుతున్న విద్యార్థుల కోసం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వారి ప్రతిభనుప్రదర్శించి, చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా యం.ఈ.ఓ మురళీకృష్ణ . ఎ.జి.యం పురుషోత్తం రెడ్డి , ఈ చాంప్స్ ఆర్‌డడి హెడ్ శర్వాణి ,ఈ కిడ్స్ కో ఆర్డినేటర్ అంబిక,ఈ చాంప్స్ కో ఆర్డినేటర్ దీప్తి ,ప్రధానోపాధ్యాయులు ఉమ ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మి, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, ఎ.డి శైలజ, మరియు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ముత్తంగి డివిజన్ పరిధిలోని**

**న్యూ టౌన్, డిఎన్**

**కాలనీలలో పర్యటన**





**పటాన్చెరు, ఏప్రిల్ 04 (నినాదం) :** ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన ముత్తంగి డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ముత్తంగి డివిజన్ పరిధిలోని డిఎన్ కాలనీ, న్యూటౌన్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమై.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు ఏర్పడినప్పుడు నిర్మించిన సిసి రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని.. వెంటనే వాటిని ఆధునికరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని.. వెంటనే నిధులు మంజూరు చేస్తామని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల జిహెచ్ ఎంసిలో విలీనమైన ముత్తంగి పరిధిలోని ప్రతి కాలనీలో నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు సిల్వేరి శ్రీనివాస్, శ్రీనివాస్ గుప్తా, కుమార్ గౌడ్, మేరాజ్ ఖాన్, కిట్టు, సందీప్, రామకృష్ణ, అబేద్, యాదగిరి, బాబుల్ రెడ్డి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.